బస్సును ప్రారంభిస్తున్న సిబ్బంది

ప్రతిమ దవాఖానకు బస్సు ప్రారంభం

ముత్తారం, జనవరి 24: కరీంనగర్ లోని ప్రతిమ దవాఖానలో ఉచితంగా వైద్య సేవలు పొందేందుకు ప్రజలను తరలించేలా మండలం నుంచి ప్రత్యేక బస్సును బుధవారం ప్రారంభించారు. ప్రతిమ హాస్పిటల్ ఆర్గనైజర్ శిరారపు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పోతారం సర్పంచ్ మహేందర్, గ్రామస్తులు ఈ బస్సును ప్రారంభించారు. ముత్తారం మండలానికి ఈ బస్సు ప్రతి బుధవారం వస్తుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాజ్‌కుమార్ కోరారు. కార్యక్రమంలో తూడూరి శ్రీనివాస్, కానిగంటి రవి, గడ్డం మారుతి, తొగరి రమేశ్, ఉప్పుల సదానందం, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

రామగుండం జెన్‌కోను విస్తరించాలని వినతి

జ్యోతినగర్, జనవరి 24: రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని 800 మెగావాట్లతో విస్తరించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ టీఎస్ జెన్‌కో సీఎండీ డైరెక్టర్ సయ్యద్ అలీ మూర్తుజా రజ్విని కోరారు. హైదరాబాద్‌లో బుధవారం టీఎస్ జెన్‌కో సీఎండీ కలిసి కోరారు. రామగుండంలోని 62.5 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని 800మెగావాట్లతో విస్తరణ పనులు ప్రారంభించాలన్నారు. నిర్మాణానికి కావాల్సిన సహజ వనరులు బొగ్గు, నీరు, భూమి స్థానికంగా అందుబాటులో ఉందన్నారు. దీంతో విస్తరణకు రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం అనుగుణంగా ఉందన్నారు. ఈ విస్తరణతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ ప్లాంటు విస్తరణ పనులకు కావాల్సిన అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారం అందించనున్నట్లు తెలిపారు.

దళిత బంధు అర్హుల జాబితా విడుదల చేయాలి

కోల్‌సిటీ, జనవరి 24: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభ్యున్నతి కోసం గొప్ప లక్ష్యంతో అమలు చేసిన దళిత బంధు పథకం రెండో విడుత అర్హుల జాబితాను వెంటనే విడుదల చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దళితులను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతో దళిత బంధు పథకం తీసుకవచ్చి దేశానికే ఆదర్శంగా నిలబెట్టారని కొనియాడారు. రామగుండం నియోజక వర్గంలో రెండో విడుత లబ్ధిదారులను ఎంపిక చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దళితుల ఆశలపై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. పైగా ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధు పథకాన్ని రూ.12లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. దళితబంధు అమలు చేయకుంటే మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

పెద్దపల్లి : బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, జనవరి24: బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యామ్‌ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకున్నప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు.

నృత్య ప్రదర్శనలు..

ఈ వేడుకల్లో భాగంగా బాలికలు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, బాల్య వివాహంపై చేసిన స్కిట్ ఆహూతులను ఆలోచింపజేసింది. విజేతలకు కలెక్టర్ బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. కలెక్టరేట్ ఆవరణలో విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు.

పరిపాలనపై పట్టు సాధించాలి

విద్యార్థి దశ నుంచే పరిపాలనపై పట్టు సాధించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ విద్యార్థినులకు సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవంలో బాలికలతో కలిసి కలెక్టరేట్ లోని ప్రభుత్వ శాఖలను సందర్శించారు. వాటి పని తీరును వివరించారు. అనంతరం పిల్లలతో కలిసి మ్యూజియంను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన చారిత్రక అంశాలను వివరించారు. జిల్లా సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించేలా కలెక్టరేట్‌లో మ్యూజియం చేశామన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి రవూఫ్‌ఖాన్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, డీఈవో మాధవి, సీడబ్ల్యూసీ చైర్మన్ శ్రీధర్, సీడీపీవో లు కవిత, స్వరూపారాణి, డీఆర్‌బీ సుగుణ, డీహెచ్‌ఈడబ్ల్యూ కో –ఆర్డినేటర్ అరుణ, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, సీహెచ్‌ఎల్ కో –ఆర్డినేటర్ ఉమ, జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, స్వప్న , ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్యారాణి, అకౌంటెంట్ సమత , పలు కేజీబీవీల ఎస్‌వోలు, విద్యార్థినులు, అధికారులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నతంగా ఎదగాలి

ఓదెల, జనవరి 24: బాలికలు చదువుల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ ఆకాంక్షించారు. బుధవారం ఓదెల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జరిగిన బాలికల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు బాలికలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. అనంతరం పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ రేణుకాదేవి, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో సత్తయ్య, ఎంఈవో రాజయ్య, మాజీ సర్పంచ్ మహేందర్, ఆర్ఐ రాజేందర్ పాల్గొన్నారు.

కస్తూర్బాలో జాతీయ బాలికా దినోత్సవం

ధర్మారం,జనవరి24: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇక్కడ ఎస్ఐ–2 ఆశ్విని, ఏఎస్ఐ వేణుగోపాల్, పాఠశాల ఎస్‌వో విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నంది మేడారంలోని తెనుగువాడ ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో అంగన్‌వాడీ టీచర్ మేడారం అరుణ అధ్వర్యంలో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.

ధర్మారం : నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

పెద్దపల్లి: మ్యూజియంలో ఏర్పాటు చేసిన చారిత్రక అంశాలను వివరిస్తున్న కలెక్టర్

డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్ : అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మంథని, జనవరి 24: డ్రైవర్స్ డే సందర్భంగా మంథని ఆర్టీసీ డిపో, ఆర్టీసీ బస్టాండ్, ఆటో స్టాండ్‌లో ఆర్టీసీ మంథని డీఎం రాజశేఖరం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంవీఐ శ్రీనివాసరావు ఆర్టీసీ, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మూల మలుపులు వద్ద, ఓవర్‌టేక్ చేసే సమయాల్లో డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అనంతరం ఆర్టీసీ డిపో, బస్టాండ్‌లో, ఆటో స్టాండ్‌లో డ్రైవర్లకు గులాబీ పూలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఏఎంఎఫ్ రామస్వామి, ఆర్‌హెచ్‌సీ వెంకటేశ్వర్లు, ఎస్‌డీఐ గోపాల్, బస్టాండ్ కంట్రోలర్ కేకే రెడ్డి, డ్రైవర్లు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

కాల్వశ్రీరాంపూర్, జనవరి 24: మద్యంతాగి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ మధు, ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా కాల్వశ్రీరాంపూర్‌లో బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. ఏఎస్ఐ నీలిమ, సిబ్బంది లక్ష్మీరాజం, రజినీ పాల్గొన్నారు.

29న నారాయణపూర్‌లో వేలం

సుల్తానాబాద్‌రూరల్,జనవరి,24: నారాయణపూర్ శివారులో ఫ్రిబవరి 21 నుంచి 24 వరకు జరిగే సమక్క–సారలమ్మ జాతరలో కొబ్బరికాయలు, బంగారం(బెల్లం), లడ్డూ తదితర సామగ్రి అమ్ముకునేందుకు ఈ నెల 29న వేలం నిర్వహించనున్నట్లు జాతర కమిటీ చైర్మన్ హరీశ్‌గౌడ్, ఈవో సదయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాట ఉంటుందని, పాట పాడాలనుకునే వారు రూ.5వేలు డిపాజిట్ చేయాలన్నారు.

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో విచారణ..

మంథని, జనవరి 24: స్థానిక మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. ఈ నెల 17న మత్తు డాక్టర్ మోహన్‌రావు ఇంజక్షన్ వేసేందుకు తన వద్ద డబ్బులు తీసుకున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్, డీసీహెచ్‌లకు మంథనికి చెందిన బండారి సమ్మయ్య ఫిర్యాదు చేశారు. డీసీహెచ్ రమాకాంత్ ఆదేశాల మేరకు వైద్యాధికారులు డాక్టర్ శౌరయ్య, రామ్మూర్తి దవాఖానలో విచారణ చేపట్టారు. డాక్టర్ మోహన్‌రావుతో పాటు బండారి సమ్మయ్య, లింగాల సురేశ్‌తో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. లిఖిత పూర్వకంగా వివరాలు తీసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వైద్యాధికారులు తెలిపారు.

గణతంత్ర వేడుకల ఏర్పాట్ల పరిశీలన

రామగిరి, జనవరి 24: గణతంత్ర వేడుకల నిర్వహణకు స్థానిక రాణి రుద్రమదేవి స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎం రాధాకృష్ణ బుధవారం పరిశీలించారు. వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, యూనియన్ ప్రతినిధులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట సివిల్ డీజీఎం పద్మరాజు, ఫారెస్టు డీజీఎం కర్ణ, పీఎం రవీందర్, ఎస్‌వో లక్ష్మీనారాయణ, గుర్రం శ్రీహరి ఉన్నారు.

పుట్టిన ఊరిపై మమకారం

రామగిరి, జనవరి 24: మండలంలోని కల్వచర్లకు చెందిన సౌమిత్రి నారాయణ చార్యులు స్మారకార్థం ఆయన కుమారులు పుట్టిన ఊరిపై మమకారం చూపారు. హైదరాబాద్‌లోని చిలుకలగూడలో గల కట్ట మైసమ్మ ఆలయానికి ప్రధాన పూజారిగా వ్యవహిస్తున్న సౌమిత్రి తిరుమలా చార్యులు కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలోని 144 మంది విద్యార్థులకు రూ.35వేలతో ఖరీదు చేసిన షూస్ తల్లి సుగుణమ్మతో కలిసి బుధవారం అందజేశారు. సర్పంచ్ గంట పద్మ, ఎంపీడీవో ఇనుముల రమేశ్, ఎంపీటీసీ కొట్టె సందీప్, ఉపసర్పంచ్ కనకయ్య, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణా రెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఈశ్వర్ పరామర్శ

ధర్మారం, జనవరి 24: బీఆర్ఎస్ అసంఘటిత కార్మిక విభాగం మండలాధ్యక్షుడు రేగుల జితేందర్‌ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండల కేంద్రంలో బుధవారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో జితేందర్ గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సమాచారం తెలుసుకున్న మంత్రి నాయకులతో కలిసి వెళ్లి అతడిని పరామార్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పరామర్శ

మంథని, జనవరి 24 : మంథనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సముద్రాల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతడిని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యనారాయణ, కొట్టె పద్మ రమేశ్, నక్క నాగేంద్ర శంకర్, కాయితి సమ్మయ్య ఉన్నారు.

అధ్యక్షుడిగా సిద్ద రాజయ్య

పెద్దపల్లి రూరల్, జనవరి 24: సబ్బితం మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సిద్ద రాజయ్య, ఉపాధ్యక్షుడిగా చుంచు చంద్రమౌళి, కోశాధికారిగా ఆకుల సతీశ్, డైరెక్టర్లుగా చుంచు పెద్దులు, తాళ్ల సతీశ్, కలవేన శ్రీనివాస్, బర్ల సదానందం, పోల్దాసరి అంజయ్య, బూతగడ్డ రాజమౌళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముదిరాజ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

జేఎన్టీయూ అధ్యాపకుడికి డాక్టరేట్

తిరుపతి

రామగిరి, జనవరి 24: మంథని జేఎన్టీయూహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పుప్పాల తిరుపతి వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ప్రొఫెసర్ పొలాల నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో 'ఏ నావెల్ క్లౌడ్ సర్వీస్ మోడల్ ఫర్ ఐఓటీ సపోర్టెడ్ బిగ్ అగ్రికల్చర్ డేటా అనలిటిక్స్' అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన గ్రంథానికిగాను తిరుపతి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ , అధ్యాపకులు తిరుపతి ని అభినందించారు.

వర్క్‌షాప్ పిట్ కమిటీ

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 24 : సింగరేణి సంస్థ ఆర్జీ–2 ఏరియాలోని వర్క్‌షాప్ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ పిట్ కమిటీని డీజీఎం వర్క్‌షాప్ ఎర్రన్నకు పరిచయం చేశారు. డివిజన్ కార్యదర్శి జీగురు రవీందర్ ఆధ్వర్యంలో పిట్ కార్యదర్శిగా టీ నారాయణ, సహాయ కార్యదర్శిగా సంజీవ్, సభ్యులను ఎన్నుకున్నట్లు డీజీఎంకు వివరించారు. కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్ ప్రకాశ్, బ్రాంచి ఉపాధ్యక్షుడు బీ అన్నారావు, బీ శ్యాంసన్, సాంబశివ రావు, అరుణ్ కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, RAKAM DAMODER, S/o. Rakam Narasaiah, R/o. 9-7-252, Vittal Nagar, Post, Godavarikhani, Ramagundam, Peddapalli-505 214, TS. Changed My Name as "RAKAM DAMODAR".
NT-319344

★I, DEVARAKONDA BHARATH, S/o. Devarakonda Vijay Kumar, R/o. 21-2-87/10, Markandeya Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209, TS. Changed My Name as "DEVARAKONDA BHARATH KUMAR".
NT-319344

★I, ANNAJI SWAPNA, W/o. Seepelly Omkara Swamy, R/o. 7-1-9/3/1, G.M. Colony, Godavarikhani, Ramagundam, Peddapalli-505 209. After Marriage, I Changed My Name as "SEEPELLY PADMA".
NT-319344

★I, ENUGULA ANIL KUMAR, S/o. Malla Reddy, R/o. 1-51, Banjarupalli, Dharmaram, Peddapalli, T.S. Changed My Name as ENUGU ANJI REDDY S/o. Malla Reddy.
NT-319346

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ధర్మారం : నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ఒలింపియాడ్‌లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ

మంథని, జనవరి 24: స్థానిక కాకతీయ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ సైన్స్ ఒలంపియాడ్(ఎన్ఎస్‌వో), ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్(ఐఎంవో) లెవెల్–1లో ప్రతిభ చూపారు. ఎన్ఎస్‌వోలో 37 మంది, ఐఎంవోలో 79 మంది లెవెల్–2కి అర్హత సాధించారు. లెవెల్–1 ఐఎంవోలో 28 మంది మెడల్ ఆఫ్ డిస్టింక్షన్లు, 41మంది గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎన్ఎస్‌వోలో 63మంది గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులు సాధించారు. ప్రిన్సిపాల్ సీహెచ్ ప్రదీప్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావని పాల్గొన్నారు.

ఆర్జీ–1 ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

గోదావరిఖని, జనవరి 24: సింగరేణి ఆర్జీ–1 ఏరియా ఉత్తమ ఉద్యోగులు, ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియన్‌ను ఎంపిక చేశారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని స్థానిక జేఎల్ఎన్ స్టేడియంలో నిర్వహించనున్న వేడుకల్లో జీఎం శ్రీనివాస్ వారిని సన్మానించనున్నట్లు తెలిపారు. ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ అధికారిని కొత్తగూడెంలో సన్మానిస్తారని తెలిపారు. కాగా జీడీకే–1,3 గని నుంచి పొనగంటి లింగయ్య, 2,2ఏ గని నుంచి మల్లయ్య, ఎరవెల్లి రాజయ్య, బీ.వెంకటి, 11వ గని నుంచి చింతల తిరుపతయ్య, ఖాజా తాజుద్దీన్, సూరం మోహన్ రెడ్డి, జీడీకే–1,3 నుంచి బీ.మొండి ఎంపిక య్యారు. ఉత్తమ సింగరేణియన్‌గా 11వ గని నుంచి వెంకటరెడ్డి, ఉత్తమ అధికారిగా 2,2ఏ గని నుంచి అనిల్ గబాలె ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

జీడీకే–1,3 గనులను సందర్శించిన జీఎం

గోదావరిఖని, జనవరి 24: సింగరేణి ఆర్జీ–1 పరిధి జీడీకే–1,3 గనులను జీఎం చింతల శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. గనిలోని 4 సీమ్ 4ఎస్/26 ప్యానల్ డీఫిల్లరింగ్ డిస్ట్రిక్ట్‌ను జీఎం గని అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు రక్షణ సూచనలు ఇవ్వడంతోపాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై చర్చించారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జీఎంతో పాటు ఏజెంట్ సైదులు, సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస రావు, ఇంజినీరు శివకుమార్, సర్వేయర్ శ్రీనివాస్ ఉన్నారు.

ఉత్తమ సింగరేణియన్‌గా జీఎం సురేశ్

గోదావరిఖని, జనవరి 24: సింగరేణి అత్యున్నత పురస్కారం ఉత్తమ సింగరేణియన్ అవార్డు ఈ ఏడాది జీఎం (కో–ఆర్డినేషన్) ఎం.సురేశ్‌ను వరించింది. ఈఏడాది ప్రతిష్టాత్మక పురస్కారానికి సురేశ్ పేరును అవార్డుల ఎంపిక కమిటీ సిఫారసు చేసింది. 36 ఏళ్లుగా ఆయన కంపెనీకి అందించి విశిష్ట సేవలు, సమర్థ నాయకత్వ పటిమను గుర్తించి ఉత్తమ సింగరేణియన్‌గా ఎంపిక చేశారు. గతంలో రాష్ట్రపతి చేతుల మీదుగా రెండుసార్లు జాతీయ సేఫ్టీ అవార్డు అందుకున్నారు.

30న వేలం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 24: రామగుండం పోలీసు కమినరేట్ పరిధిలో లభించిన అనుమానిత ప్రాపర్టీ కింద పేర్కొన్న ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలకు ఈ నెల 30న బెల్లంపల్లి సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో బహిరంగ వేలం వేయనున్నట్లు సీపీ రెమా రాజేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలకు సంబంధించి ఎవరూ రాకపోవడంతో అనుమానిత ప్రాపర్టీగా పరిగణించి ఉదయం 10గంటలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ విష్ణుప్రసాద్, శ్రీనివాస్ సెల్ నెంబర్ 8712656616, 8712656621లను సంప్రదించాలని సూచించారు.

పిండిగిర్ని ధ్వంసం కేసులో ఇద్దరికి జైలు శిక్ష

ధర్మారం,జనవరి 24: చామనపల్లి గ్రామంలో తాళ్ల దేవరాజు పిండి గిర్నిని ధ్వంసం చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన తాళ్ల శంకరయ్య, తాళ్ల అనిల్‌కు యేడాది జైలు శిక్ష విధిస్తూ నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రాణి బుధవారం తీర్పునిచ్చారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. 2 జూలై 2014న దేవరాజు ఇంట్లోకి ప్రవేశించి పిండి గిర్నిని ధ్వంస చేసి చంపుతామని బెదరించారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై శంకరయ్య,అనిల్‌తో పాటు కనకమ్మపై అప్పటి ఎస్ఐ హరీశ్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో కనకమ్మ మరణించింది. ఎస్ఐ సత్యనారాయణ, కోర్టు పీసీ సంతోష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టడంతో నేరం రుజువు కావడంతో శంకరయ్య,అనిల్‌కు యేడాది జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

పక్షం రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి కావాలి

కోల్‌సిటీ, జనవరి 24: మొదటి దశలో ఎంపికైన మన ఊరు – మన బడి పాఠశాలల్లో పెండింగ్ పనులు రెండు వారాల గడువులో మొత్తం పూర్తి కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ సూచించారు. ఈమేరకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో పనుల పురోగతిపై సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వర్కింగ్ ఏజెన్సీలు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ మొదటి దశలో ఎంపికైన పాఠశాలల్లో పనులు చివరి దశకు చేరుకున్నాయనీ, పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం నియోజక వర్గంలోని పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి ఈఎల్‌సీ క్లబ్‌లను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి, రామగుండం కమిషనర్ నాగేశ్వర్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, ఏఈలు, డీఈలు, హెచ్ఎంలు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి హేమంత్ కుమార్

రక్షణ చట్టాలను తెలుసుకోవాలి

పెద్దపల్లి రూరల్, జనవరి 24: ప్రస్తుత సమాజంలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా నిలదొక్కుకునేందుకు బాలికలు, మహిళలు వారికి సంబంధించిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా జడ్జి డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లిలోగల మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీలు బాలికలు, మహిళలకు

కర్పూరి ఠాకూర్‌కు భారతరత్నపై హర్షం

పెద్దపల్లి టౌన్, జనవరి 24: దేశంలోని ఓబీసీల సంక్షేమం కోసం కృషిచేసిన జననాయక్ కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంపై ఆకుల స్వామి వివేక్‌పటేల్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం బస్‌స్టాండ్ సమీపంలో కర్పూరి ఠాకూర్ శతజయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించి మాట్లాడారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీమాన్నారాయణ, శంకర్, సందీప్ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి24: అట్టడుగు వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జీవించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ సేవలు మరువలేనివని నాయీబ్రాహ్మణ సేవా సంఘం, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శివరామకృష్ణ అన్నారు. ఠాకూర్ భారతరత్న అవార్డు కు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాల్వశ్రీరాంపూర్ లో స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఇక్కడ ఎస్ సాగర్ తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

యైటింక్లయిన్ కాలనీ, జనవరి 24 : సింగరేణి సంస్థ ఆర్జీ–2 పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టు స్